మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలి

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

నందిగామ, డిసెంబర్12 : మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి అన్నారు. నందిగామ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా క్యాంపును మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, అన్ని విధాలుగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో నందిగామ వైద్యాధికారి ఆనం నజం, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, సిబ్బంది రాజూనాయక్, యాదగిరి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

యాచారం, డిసెంబర్12: మండల సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పకడ్బందీగా పారిశుధ్య పనులు

పారిశుధ్య సిబ్బందికి సబ్బులు అందజేస్తున్న సర్పంచ్

కడ్తాల్, డిసెంబర్ 12 : సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు పకడ్బందీగా పారిశుధ్య పనులు చేపడుతున్నామని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలక వర్గం, పంచాయతీ సిబ్బందితో సర్పంచ్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి సబ్బులు, ఇతర సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, మల్లయ్య, భిక్షపతి, సువర్ణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని సన్మానిస్తున్న ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి పరీక్షిత్ నరేందర్

ఆమనగల్లు, డిసెంబర్ 12 : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మంగళవారం ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి పరీక్షిత్ నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. అదేవిధంగా ఆమనగల్లు మార్కండేయ దేవస్థాన కమిటీ మాజీ అధ్యక్షుడు కోట కృష్ణయ్య సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో తిరుపతి రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు వేణు, శేఖర్ ఉన్నారు

భార్యను చంపిన భర్తకు రిమాండ్

ఆదిబట్ల, డిసెంబర్ 12 : భార్యపై అనుమానంతో భర్త ఆమెను హత్య చేశాడు. దీంతో అతడిని సోమవారం రాత్రి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ కృష్ణయ్య వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నేరేడుకొమ్ము మండలం మోసగడ్డతండాకు చెందిన బానోత్ జబ్బర్‌లాల్ తన భార్య బానోతు జ్యోతి, పిల్లలతో కలిసి తుర్కయంజాల్‌లో నివాసం ఉంటున్నాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తన భార్య వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నదనే అనుమానంతో కత్తితో పొడిచాడు. దీంతో స్థానికులు వారి బంధువుల సాయంతో వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందిందని నిర్ధారించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగించుకోవాలి

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ నక్క శివలింగంగౌడ్ తదితరులు

తుర్కయంజాల్, డిసెంబర్ 12: పౌరులంతా బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకుండా ప్రభుత్వం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగించుకోవాలని మున్సిపాలిటీ కౌన్సిలర్ నక్క శివలింగంగౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి తొర్రూర్‌లో పబ్లిక్ టాయిలెట్స్ వినియోగం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో పౌరుల బాధ్యత ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో తొర్రూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో రక్తదాన శిబిరం

రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఉస్మానియా జనరల్ ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ చైతన్యకుమార్

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 12 : మండలంలోని గుంతపల్లి గ్రామంలో గల అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి బ్లెడ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ చైతన్యకుమార్ హాజరై మాట్లాడారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజలకు పలు రకాల సేవలందించేందుకు ముందుకు వచ్చి 150 మంది విద్యార్థులు రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అవంతి గ్రూప్ కళాశాలల క్యాంపస్ ఇన్‌చార్జి బోసుబాబు, పీఆర్‌వో శ్రీనివాస్ నాయుడు, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ రవికుమార్, అనీల్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నోముల పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

స్వపరిపాలన దినోత్సవం

మంచాల, డిసెంబర్ 12 : నోముల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలను నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా విశాల్, కలెక్టర్‌గా జీ పూజ, డీఈవోగా జయశ్రీ, ఎంపీడీవోగా జాగృతి, ఎంఈవోగా విజ్జేశ్, సర్పంచ్‌గా సింధు, ఎస్ఎంసీ చైర్మన్‌గా పావని, హెచ్ఎంగా వైష్ణవి బాధ్యతలు నిర్వర్తించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సబితారెడ్డికి నేతల అభినందనలు

ఎమ్మెల్యే సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య తదితరులు

తుర్కయంజాల్,డిసెంబర్ 12 : మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొత్తకుర్మ కార్తిక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

రూ.30 వేలు అందజేస్తున్న జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ

కడ్తాల్, డిసెంబర్ 12 : సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండ్రిగానిబోడు గ్రామ పంచాయతీలో గల పెద్దారెడ్డిచెరువు తండా అయ్యప్పమాలధారుల ఇరుముడిధారణకు వైస్ ఎంపీపీ అందించిన రూ.30 వేలను జడ్పీటీసీ చేతులమీదుగా స్వాములకు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, వార్డు సభ్యులు శ్రీను, సేవ్యానాయక్, గణేశ్‌నాయక్, కిషన్‌నాయక్, కోట్యానాయక్, మునేశ్, రమేశ్ పాల్గొన్నారు.

కూరగాయల విక్రయానికి మార్కెట్‌ను ఏర్పాటు చేస్తాం

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 12 : గ్రామాల కూరగాయల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చేవెళ్లలో వ్యవసాయ మార్కెట్ తరఫున రైతులు నేరుగా కూరగాయలను విక్రయించేందుకు మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండాల, అల్లవాడ, చన్‌వెల్లి గ్రామాల్లో మంగళవారం సర్పంచ్‌లు, రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లోరైతులు పండించిన కూరగాయలను నగరంలోని బోయిన్‌పల్లి, గుడిమల్కాపూర్, షాద్‌నగర్, శంషాబాద్ మార్కెట్‌లకు తరలిస్తున్నారని, వారి ఇబ్బందుల దృష్ట్యా చేవెళ్ల మండల కేంద్రంలో మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేరుగా హోల్ సేల్ రిటెయిలర్స్‌తో సంప్రదింపులు జరిపి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962